

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,19 జనవరి 2026

8 పేజీలు


## తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్‌టిఆర్





### - రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు పట్టణంలో ఆదివారం హనుమాన్ జంక్షను రోడ్డులోగల పోతిరెడ్డిపల్లి రోడ్డు టర్నింగు వద్ద ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, న్యూ ఎంప్లాయిస్ కాలనీలోని విగ్రహానికి ఆదివారం రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిర్వహించిన బ్లడ్ క్యాంపులో పాల్గొని రక్తదాతలను అభినందించి, పండ్లను అందించారు. నూజివీడు పట్టణం గవర్న మెంటు ఏరియా హాస్పిటల్‌లో పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. లైన్ తండా గ్రామంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ యన్టీఆర్ మనకు దూరమై 30 ఏళ్ళు అయ్యిందని అయినా కూడా ఎవ్వరూ మర్చిపోలేని మహామనిషి అన్నారు. ఆయన అసాధారణ జీవితం దూరదృష్టితో కూడిన ఆయన నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌పై తిరుగులేని చెరగని ముద్ర వేశారన్నారు. అన్ని వర్గాలు ప్రజలకు ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని,ఈరోజు అందరూ యన్టీఆర్‌ను స్మరించు కుంటారన్నారు. భారతదేశ రాజకీయాలలో చెరగని శాశ్వత ముద్ర వేశారని, తమిళనాడులో యంజిఆర్, ఆంధ్రప్రదేశ్ లో యన్టీఆర్ రాజకీయాలలో కొత్త బాటలు వేసి బడుగు, బలహీన వర్గాలు సంక్షేమానికి, అభివృద్ధికి తనదైన ముద్ర వేశారని అన్నారు.బడుగు, బలహీన వర్గాలు ఇబ్బందులు తొలగించేందుకు కరణాలు వ్యవస్థను రద్దుచేసివిఆర్వో వ్యవస్థ తీసుకువచ్చారని అన్నారు.మండలాలు,మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తులు ద్వారా సంక్షేమం, అభివృద్ధి ప్రజల చెంతకు తీసుకువచ్చి,ప్రజలు మెచ్చుకునే స్థాయిలో సేవలు అందించారన్నారు. కిలో రూ2 బియ్యం, నిరుపేదలకు ఇంటి నిర్మాణాలు,

- తరువాయి 2లో..

## దేశంలోనే సంక్షేమానికి ఆధ్యుడు ఎన్టీఆర్





### -మంత్రి డా.నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే కాదు దేశంలోనే సంక్షేమాన్ని పరిచయం చేసినది అన్న ఎన్టీఆర్ అని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు పాలకొల్లులో ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో ఎన్టీఆర్ కాంస్యవిగ్రహానికి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడుపూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకుపండ్లు, రొట్టెలు అందజేశారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 108వ రక్తదానశిబిరం నిర్వహించి రక్తదానం చేసిన పార్టీ శ్రేణులను, యువకులను అభినందించి పండ్లు జ్యూస్ అందజేశారు. ఈసందర్భంగా మంత్రిరామానాయుడు మాట్లాడుతూ చరిత్రలో క్రీస్తు శకం, క్రీస్తుపూర్వం అన్నట్లుగా తెలుగుజాతి చరిత్రలో ఎన్టీఆర్‌కు ముందు,ఎన్టీఆర్ తర్వాత అన్నారు.తెలుగువారిఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటి చెబితే ఆత్మవిశ్వాసాన్నిచంద్రబాబుచాటి చెబుతున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించిన ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలన వ్యవహారాల్లో అనేకనూతన సంస్కరణలకు ఆధ్యుడుగా పేర్కొన్నారు.నేడు ఎన్టీఆర్ ఆశయాలకు కనుగుణంగా చంద్రబాబు అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పెచ్చెట్టి బాబు గండేటి వెంకటేశ్వరరావు బోనంనరసింహారావు తులా రామలింగేశ్వర రావు మండాది అవినాష్ అల్లం తాతజీ ధనాని సూర్యప్రకాష్ కాకినాడలో ఉన్నాడు 30 సత్యనారాయణ కళ్ళు వల్లభ శ్రీనివాస్ పొట్నూరి శ్రీనివాస్ మల్లులవెంకట్ మండల రాంప్రసాద్ కిలారి రామారావు బిరుదుకోట శేఖర్ జగ్గోతు రాంబాబు మల్లంపల్లి పకీర్‌బాబుమకలబుచ్చిరాజు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### -ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 19వ తేది సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల

- తరువాయి 2లో..

## ఎన్టీఆర్ లాంటి వ్యక్తి యుగానికొక్కడే పుడతాడు

### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఏలూరు,మేజర్‌న్యూస్:**మహానటుడు, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక "ఎన్టీఆరు అన్నారు. ఎన్టీఆర్ అంటేనే ఒక సంచలనంఅని,సినిమాల్లో రాముడు అన్నా, కృష్ణుడు అన్నా ఆయనేనని, ప్రపంచ చలనచిత్ర చరిత్రలోనే ఏ నటుడు చేయనన్ని గొప్ప గొప్ప పాత్రలను

- తరువాయి 2లో..

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బంగారు పులిగోరు కోడిపుంజు



**భీమవరం,మేజర్‌న్యూస్:**భీమవరం దుర్గాపురంలో జరిగిన కోడిపందాలలో ఓబంగారు నగల కోడిపుంజు ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది. యజమాని కోడిపుంజుకు 15 కాసుల బంగారు గొలుసు, పులిగోరుతోప్రత్యేకంగా అలంకరించారు. ఆ కోడిపుంజును బరిలోనికి ప్రవేశపెట్టారు. జీడిపప్పు బాదంవంటి శక్తివంతమైన ఆహారము తో పుంజు సిద్ధం చేయబడి, కాలికి కత్తి కట్టుకొని పందెంలో ఘనవిజయాన్ని సాధించింది. ఈ ప్రత్యేక బంగారు పులిగోరు కోడిని పందెం రాయుళ్లు, నిర్వాహకులు, స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి తిలకించడం విశేషం.

## నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

### మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజాఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ప్రజాఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ సేవలను సోమవారం19వ తేది మండల, డివిజనల్ మున్సిపల్‌స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌గోదావరి సమావేశం

- తరువాయి 2లో..

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్

మొదటిపేజి తరువాయి

అతి చౌకగా జనతా వస్త్రాలు, పింఛన్లు, పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో నిరుపేద వర్గాలు ప్రజలకు మంచి లబ్ధిని చేకూర్చారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళలు అభివృద్ధి చెందాలని మహిళలకు రిజర్వేషన్లు కల్పించి రాజకీయాలు, విద్య, ఉపాధి, ఉద్యోగ, స్థానిక సంస్థలు, చట్టసభలల్లో సముచిత స్థానాలు కల్పించారని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపించి మహిళలు విద్యకు పెద్దపీట వేశారని అన్నారు. మహిళలకు ఆస్తిలో 50 శాతం వాటా ఇవ్వాలని చట్టం చేసి పగడ్బందీగా అమలు చేశారని అన్నారు.ఎన్టీఆర్ రైతు కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. తెలుగు ప్రజలు హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచి పోయారని తెలిపారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం తరవాత పేద ప్రజలు ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ప్రజలలో ధైర్యం నింపారన్నారు. మహా నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశానికి, రాష్ట్రానికి, పుట్టిన గ్రామానికి సేవలు అందించుటకు మంచి స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. సామాన్యుడి స్వరం రాజకీయాల్లో వినిపించాలనే సంకల్పంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని చేపట్టి భారత రాజకీయ చరిత్రలో అరుదైన ఘనతను సాధించారని తెలిపారు. తెలుగు ప్రజలు ఆత్మగౌరవం, స్వాభిమానం, స్వయంకృషి అనే మూల సూత్రాలతో రాజకీయాల్లోకి వచ్చి వ్యవస్థలో మార్పుకు నాంది పలికారని అన్నారు. అధికార వికేంద్రీకరణ, గ్రామీణాభివృద్ధి, మహిళా సంక్షేమం, పేదలు సంక్షేమమే లక్ష్యంగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజలు విశ్వాసాన్ని కోల్పోకుండా ప్రజలు మధ్యేనిలిచి ప్రజాస్వామ్య విలువలు పరిరక్షణ కోసం పోరాడిన ధీరనాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి,రాబోయే తరానికి ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు, యన్టీఆర్ అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, గిరిజన నాయకులు, తండా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భర్త అదృశ్యంపై భార్య పోలీసులకు ఫిర్యాదు



**టి.నర్సాపురం, మేజర్‌న్యూస్ :** వడ్లమూడి స్వరాజ్యలక్ష్మి అనే మహిళ తన భర్త శ్రీనివాసరావు 45 సంవత్సరాలు కనిపించడం లేదని టి. నరసాపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాది భర్త 18వ తేదీ ఉదయం సుమారు 6 గంటల సమయంలో గురవాయిగూడెం గ్రామం నుంచి పెద్ద తిరుపతి బయలుదేరి వెళుతున్నానని చెప్పి ఉదయం 6:30 కు సమయంలో టి. నర్సాపురం బస్టాండ్ సెంటర్ వద్ద మోటార్ సైకిల్ పెట్టి విజయవాడ వెళ్లి బస్సు ఎక్కి వెళ్ళినట్టు అప్పటినుండి మరల ఆచూకీ తెలియనట్లు ఆ ఫిర్యాదులో పేర్కొంది.

వెళ్లేటప్పుడు కూతురు విషయంపై ఆయన భార్యతో గొడవపడి వెళ్ళినట్లు తగు చర్య నిమిత్తం ఆ ఫిర్యాదు లో పేర్కొంది. భార్య ఇచ్చిన ఫిర్యాదు పై హెడ్ కానిస్టేబుల్ ఎం. రాజు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే భారీ జరిమానాలు



**ఏలూరు, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు డిఎస్పిడి. శ్రావణ్ కుమార్ ఆదేశాలపై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించనున్నారని ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించక పోవడం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, ప్రమాదకరం గా వాహనం నడిపించడం, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, సీట్ బెల్ట్ లేకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు గణనీయమైన జరిమానా లు విధిస్తామని వివరించారు.ఈ మార్పుల ప్రకారం, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకుంటే భారీ మొత్తంలో జరిమానా చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.ముఖ్యంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5వేలు, హెల్మెట్ లేకుండా ఉంటే 1000, ట్రిపుల్ రైడింగ్‌కు 1000, ప్రమాదకరమైన డ్రైవింగ్‌కు మొదటి నేరానికి 1500, రెండో నేరానికి 10,000 జరిమానా విధించనున్నామని అన్నారు.మైనర్లు ద్విచక్ర వాహనాలు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రుల పైన కూడా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ లక్ష్మణరావు హెచ్చరించారు.శబ్ద కాలుష్యాన్ని కలగజేసేలాగా యువత మోటార్ సైకిల్ సైలెన్స్ లను మార్చిన లేదా అధిక శబ్దాలు వచ్చేలాగా సైలెన్సర్లను ఉపయోగిస్తే వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వందేళ్ళ సిపిఐ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

– రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేగా ప్రభాకర్




**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఖమ్మం లో జరుగుతున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ర్యాలీ బహిరంగ సభకు వెళ్ళుటకు ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నుండి విజయ విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జండా ఊపి ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూభారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేళ్ళ వార్షికోత్సవాల ను ఘనంగా నిర్వహించుటకు ఖమ్మంలో ఏర్పాటు చేసిన ర్యాలీ,బహిరంగ సభలో జాతీయ కార్యదర్శి డి రాజా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకత్వం వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఏర్పడి వందేళు పూర్తిచేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. ఈ 100 ఏళ్లలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ ఎనలేని త్యాగాలు చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తు ఉద్యమాలకు దిక్సూచిగా ఖమ్మంలో జరుగుతున్న ర్యాలీలో బహిరంగ సభలో ఏలూరు ఏరియా సమితి నుండి పాల్గొనే వారు క్రమశిక్షణగా ఉండి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖమ్మం పట్టణంలో జరుగుతున్న ర్యాలీ బహిరంగ సభలో పాల్గొనేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఏలూరు ఏరియా లోని వివిధ శాఖల పార్టీ సభ్యులు ఆర్ఆర్ పేట పూర్తి భవన్ వద్దకు చేరుకొని విజయ విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నుండి నాలుగు బస్సులలో ఖమ్మం బయలుదేరి వెళుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, కార్యవర్గ సభ్యులు గొర్లె స్వాతి, కొల్లూరి సుధారాణి, శాయన అభిలాష్ కుమార్,మావూరి విజయ, కొండేటి బేబీ కౌన్సిల్ సభ్యులు కొండేటి రాంబాబు,బాలిన కృష్ణ ప్రసాద్, తమ్మిశెట్టి రమణయ్య, బుగ్గల ప్రభాకర్, ఉప్పులూరి లక్ష్మి, భవాని, జ్యోతి,జోజి మేరీ, రాజామణి కొండేటి మేరీ, అచ్చిరాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు భజంత్రీ శ్రీనివాస్, బాలిన శ్రీదేవి, జిజ్జివరపు సురేంద్ర, ఉప్పులూరి కేశవ రావు,కుమార్, దాచేపల్లి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మొదటిపేజి తరువాయి

నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈకార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.ప్రజాఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ (పీజీఆర్ఎస్)అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్‌స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు.అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చుని వివరించారు. అలాగే వారి అర్జీల నమోదు, నమోదైన అర్జీల గురించి వాటి స్థితిదానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చుని కలెక్టర్ తెలిపారు.

## ఎన్టీఆర్ లాంటి వ్యక్తి యుగానికొక్కడే పుడతాడు

మొదటిపేజి తరువాయి

పోషించిన మహానటుడు ఎన్టీ రామారావు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ పెట్టి కేవలం 9 నెలల్లో ఘనవిజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

తెలుగువాడిగా పుట్టి, దేశ రాజకీయాలనే మలుపుతిప్పిన గొప్ప నేత ఎన్టీఆర్ అన్నారు. ఈరోజు బీసీ కులాలకు చెందిన తన వంటి ఎంతోమంది రాజకీయాల్లోకి రాగలిగామంటే ఆనాడు అన్న ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే కారణం అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా, పేదల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు నాయక త్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో, ప్రజల దీవెనలతో రాష్ట్రంలో మరో 20-30 ఏళ్ళు తెలుగు దేశం కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే రాజధాని అమరావతిలో ఎన్టీఆర్ భారీ విగ్రహం, స్మృతివనం ప్రాజెక్టు కార్యరూపం దాల్చబోతోందన్నారు.

## నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

మొదటిపేజి తరువాయి

మందిరంలో జనవరి, 19వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్:https:// meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి,సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

## ఆసుపత్రిలో ఆత్మహత్య చేసుకున్న డయాలసిస్ ఇన్చార్జి సుధాకర్





**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :**జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ విభాగంలో పనిచేస్తున్న ఇన్చార్జి సుధాకర్ అదే ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్ లో సూసైడ్ లెటర్ రాసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర సంచలనం కలిగించింది.ఏరియా ఆసుపత్రి డయాలసిస్ విభాగంలో కొందరు అతనిని వేధిస్తున్నారని గత కొంతకాలంగా అధికారుల చుట్టూ తిరిగిన సుధాకర్ ఆదివారం అదే ఏరియా ఆసుపత్రిలో సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకోవడం చర్చనీయంగా మారింది.

# ఎన్టీఆర్‌కు 'కోట' టిడిపి నేతల ఘన నివాళులు



**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి కొత్తూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల నుంచి కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అని, శక పురుషుడు అని, తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు, వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన ఘనుడని ఆయన మార్గం ఇప్పటికి ఆదర్శమని తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారి ఖ్యాతిని దశ దిశల వ్యాపింప చేశారని పరిపాలనలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని ఆయన మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ దిశగా నడిపిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు సూర్యనారాయణ రాజు, జనసేన అధ్యక్షుడు షేక్ వలి, మాజీ ఎంపీపీ మద్ది పోటి నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు తూతా బాలాజీ కుమార్, ఘంటా మాధవరావు, సర్పంచులు కరిపోతు అనూష భాగ్యరాజ్, గోరింక దాసు, వేముల నాగేశ్వరరావు, గూడపాటి కేశవరావు, పసుమర్తి పార్థసారధి బాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు ఘంటా సత్యం బాబు, జుజ్జురి బాబ్జి, ఏఎంసి డైరెక్టర్ డోలా విజయ్, వజీర్ ఖాన్, సాల్మన్ రాజు, పొన్ను బోయిన సురేష్, మరీదు వెంకటరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజులపాటి లక్ష్మీనారాయణ, మాన్యం దుర్గారావు, పాల శ్రీనివాస్, వడ్లమూడి సత్యనారాయణ, బేతిన వెంకటరావు, నెక్కలపూడి మల్లికార్జునరావు, వేముల హనుమంతు కరిపోతు కృష్ణ దొడ్డాకుల గంగాధరరావు, బొల్లు బోయిన కళ్యాణం, పాకలపాటి రవి, మొట్టికాయల నాగయ్య, నందిగం శ్రీనివాసరావు, బొప్పన వీరశేఖర రావు, అడపా సత్యనారాయణ, కొల్లిపల్లి ధర్మారావు, కలిదిండి పుల్లంరాజు, మురారి రాజకుమారి, జనసేన వీరబాబు, తోటకూర వెంకటరావు, మున్నంగి శ్రీనివాసరావు, బిజెపి కాకి సురేష్ కుమార్, భాను తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పేదల కోసం పనిచేసిన వ్యక్తి ఎన్టీ రామారావు





– ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి

**నరసాపురం, మేజర్‌న్యూస్ :**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం,నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణం,లోని స్టీమర్ రోడ్ సెంటర్లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన మండలి చైర్మన్, రాష్ట్ర మైనారిటీ అఫైర్స్ అడ్వైజర్ ఎమ్.ఎ. షరీఫ్, మాజీ మంత్రి రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు లు పాల్గొని తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు.

పేద ప్రజలు రెండు పూటలా భోజనం చేసేందుకు కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా ఎన్టీఆర్ నిలిచారని అన్నారు.

రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు, నరసాపురం పట్టణ అధ్యక్షురాలు – రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, నందమూరి తారక రామారావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి-ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్;** దేశాని కి విశేష సేవలందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాజకీయరంగంలో సామాన్యులకు సైతం అవకాశాలు కల్పించి నాయకులుగా తయారుచేసిన ఘనత మహానేత ఎన్టీఆర్ కు దక్కిందని శ్రీనివాస్ అన్నారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం తాడేపల్లిగూడెం మండలం పెదతాడపల్లి కూడలి, పట్టణంలోని శేష్ మహల్ రోడ్డు కూడలి లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి 40 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 9 నెలల్లో ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించారని అన్నారు. కిలో బియ్యం రెండు రూపాయల పథకం ద్వారా పేదలకు అన్నం పెట్టారని, దేశంలో సంక్షేమ కార్యక్రమాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నిక కావటం ఎన్టీఆర్ వేసిన పునాది వల్లే సాధ్యమైందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, సూపర్ సిక్స్ హామీలు తదితర కార్యక్రమాలన్నీ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పూర్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, అడపా ప్రసాద్, వర్తనపల్లి కాశి, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, వాడపల్లి సుబ్బరాజు, మద్దిపాటి ధర్మేంద్ర, పోతుల అన్నవరం, పరిమి సురేష్, దాసరి అప్పన్న, పాలూరు వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు చరిత్రలో ఎన్టీఆర్ ది ప్రత్యేక స్థానం.



**కామవరపుకోట, మేజర్‌న్యూస్ :** తెలుగు జాతి చరిత్రలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ది ప్రత్యేక స్థానం అని కామవరపుకోట మాజీ జడ్పిటిసి గంట సుధీర్ బాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యస్థాపకులు నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి ఆదివారం కామవరపుకోట పట్టణ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్ బాబు,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కోనేరు మోహన్ కృష్ణా, జనరల్ శక్రటరీ బిరుదుగడ్డ రాజేష్ , క్లస్టర్ ఇంచార్జ డాన్ దివాకర్ బొబ్బిలి,మండలం ఉపాధ్యక్షలు నూతి రాటాలు, జనరల్ శక్రటరీ గోరీక సతీష్, కొయగూర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణీ



**వేలేరుపాడు, మేజర్‌న్యూస్ :**రుద్రంకోట గ్రామంలోని యువతకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పుట్టిన రోజు సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ సహకారంతో రెండు వాలీబాల్ కిట్లను ఆదివారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రుద్రంకోట కూటమి నాయకులు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా మద్యానికి బానిసలై తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకోరాదని క్రీడలు,చదువుపై రాణించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోరుద్రంకోట కూటమి నాయకులు కొవ్వాల క్రాంతికుమార్,రాయల రవి రవికుమార్, గుండారపుశివకృష్ణ,ములకలపల్లి నరసింహారావు,సారే బాబ్జి, అమరవరపు వెంకటేశ్వర్లు,కొఠారి రాము, జంపన్న,కొవ్వాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.భూదేవి పేట,వేలేరుపాడు లలో ఎన్టీర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని,తెలుగు రాష్ట్రాలకు అయిన చేసిన సేవ నేటికి మర్చిపోలేనిది అని గుర్తు చేశారు.విద్యా,ఉపాధి సాగు, తాగునీరు,రోడ్ల అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శాఖమూరి సంజీవులు,కొమ్మన వెంకటేశ్వర రావు,పసుపు లేటి లక్ష్మయ్య,నూప శ్రీరాములు, కరటం రాంబాబు,కురిమెళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



**నరసాపురం, మేజర్ న్యూస్ :**తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అన్నారు. పట్టణంలోని రాయిపేట కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు 30వ వర్ధంతి నిర్వహించారు.ముందుగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని దశదిశాల వ్యాప్తి చెందిన ప్రజా నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి కోసం అనేక సంస్థల నుండి పెట్టుబడులు కోసం కృషి చేస్తునారన్నారు. ఆంధ్రుల రాజధాని అమరావతి నిర్మాణంతో ప్రపంచ దేశాలకు చంద్రబాబు విజన్ చాటి చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామమోహనరావు, బస్వాని ఏడుకొండలు, మెరుగుమువ్వల రాంప్రసాద్, సింగంశెట్టి తాతాజీ, చాగంటి రాము, కొండ, ఆనంద్, కొండేటి శ్రీను, కవురు నాగేశ్వరరావు, వాతాడి కృష్ణ, కొట్టు పండు, నడిపూడి కృష్ణ, చిందాడి నిరీక్షణరావు, అంగాడి భాస్కరరావు, రెడ్డిం శ్రీను, మోసుగంటి శేఖర్, దేవరపు భాను, పులపర్తి దత్తు, అద్దాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం అంచున ఆటలు ...

**పట్టించుకోని అధికార సిబ్బంది**



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** అంగన్వాడి కేంద్రాల్లోచిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తుంటారు. ఆ ఆటపాటలు పక్కనే ప్రమాదం పొంచి ఉందని సిబ్బంది గుర్తించడం లేదు. మండలంలోని తెల్లం వారిగూడెం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలోని మీటర్ దగ్గర విద్యుత్ వైర్లు చిన్నారులకు అందే అంత దూరంలో ఉన్నాయి. ఆటలు ఆడుకునే సమయంలో పొరపాటున ఎవరైనా చిన్నారులు కుర్చీ ఎక్కి ఎగురుతూ వైర్లు లాగితే ఎంత ప్రమాదమో సిబ్బంది గుర్తించలేకపోతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.వైర్లు వేలాడకుండా కనీసం ప్లాస్టిక్ పైపు పెట్టించలేకపోతున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత తీసుకుంటారు అంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికార సిబ్బంది సెంటర్ల సందర్శనకు వెళ్ళినప్పుడు చూసి చూడనట్టుగా వెళ్ళిపోతున్నారంటూ స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.వచ్చామా వెళ్ళామా అని కాకుండా చిన్నారులకు సమస్యలు లేకుండా చూడాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## నేడు కోటపాడు శివాలయ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**చాట్రాయి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కోటపాడు శివాలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. శివాలయ భక్త బృందం సహాయ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి చూపు మందగించిన వారు, కంటి సమస్యలతో బాధపడేవారు శిబిరాన్ని వినియోగించుకోవలసిందిగా ట్రస్ట్ చైర్మన్ వీరమల్ల మధు కోరారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఆశ్రమ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు.

# పేద వర్గాలను ఆదుకున్న ఎన్టీఆర్





**– విగ్రహాన్ని ఆవిష్కరించిన టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :**పేదవర్గాలను అన్నివిధాలా ఆదుకున్న మహనీయులు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత ఎన్టీ రామారావు ఒక్కరేనని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. తెలుగుదేశం పార్టీని స్థాపించడంతో పాటూ ప్రజలకు అన్నివిధాలా మేళ్ళు చేయాలన్న ఏకైక లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. స్థానిక స్థానిక44వ డివిజన్ గన్‌బజార్ సెంటర్‌లో నూకాలమ్మ గుడి ఎదురుగా డివిజన్ పార్టీ ఇన్‌ఛార్జ్ చౌటపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన వర్ధంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం బడేటి చంటి ఆవిష్కరించారు. పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కిలో రెండురూపాయల బియ్యం, సామాజిక భద్రతా పెన్షన్లు, పక్కా ఇళ్ళ నిర్మాణం, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కుతో పాటూ ఎన్నో అనితర సాధ్యమైన సంక్షేమ పథకాలను అమలు చేసి పేదవర్గాలకు అండగా నిలిచిన మహనీయులు ఎన్టీ రామారావు అని కొనియాడారు.ఒక్క రూపాయి కూడా అవినీతికి పాల్పడని ఆదర్శప్రాయులు ఎన్టీ రామారావును ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల వద్దకే పాలనకు భీజం వేసింది ఎన్టీఆరేనని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విగ్రహ దాత,మాజీ ప్రధానోపాధ్యాయులు జల్లా వీరభద్రరావును ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం విగ్రహ శిల్పి దేవిక వడయార్‌ను సత్కరించారు.

మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, క్లస్టర్ ఇంచార్జ్ మల్లెపు రాము నాయకులు, డివిజన్ కో ఇన్చార్జ్ మెలిపాక వెంకన్న, జంపా సూర్యనారాయణ, బొద్దాని శ్రీనివాస్, మేతర అజయ్ బాబు,బడిపాటి వెంకటరావు, దావులూరి వెంకటలక్ష్మి, కరీం,ఎన్ శ్రీను, జఫర్ల, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమడోలు హైస్కూల్లో 10 పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం



**భీమడోలు, మేజర్‌న్యూస్ :**భీమడోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 టెన్త్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం సందడిగా జరిగింది. మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్న బాల్యమిత్రులు తమ విద్యాజీవిత జ్ఞాపకాలను తలుచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి గురువుల సేవలను స్మరించుకుని వారికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలను కొనసాగించాలని నిర్ణయించారు. ఆటపాటలతో సరదాగా గడిపారు. సహపంక్తి భోజనాలు చేసి గ్రూప్ ఫోటోలు దిగారు. కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శ్రీమన్నాచార్యులు, లక్ష్మణరావు, ఉషారాణి, వెంకటేస్వర్లు, నాగమణి, కమలకుమారి అదేవిధంగా ప్రస్తుత హెచ్ఎం పద్మజ, సీనియర్ ఉపాధ్యాయులు అహ్మద్, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న సైనికుడు ఎన్.సతీష్ ను సత్కరించారు. కార్యక్రమంలో 1994-95 పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్





**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్;** తాడేపల్లిగూడెం స్థానిక శేష మహల్ రోడ్డు కెఎన్ రోడ్ వద్ద తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు 8 మాసాలలోని పార్టీ ఏర్పాటు చేయడం అధికారం చేపట్టడం ఒక ఎన్టీఆర్కు మాత్రమే చెందుతుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి అన్నారు అనంతరం పేదలకు వస్త్రదానం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పడాల వృద్ధాశ్రమంలో కూడా అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ఎన్టీఆర్ ఆశయాలు, సేవాభావం మనందరికీ ఎప్పటికీ ప్రేరణగా నిలవాలని మనసారా కోరుకుంటున్నామని గొర్రెల శ్రీధర్ అన్నారు.

## వాడవాడలా ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**చాట్రాయి, మేజర్ న్యూస్:** మండలంలోని వాడవాడలా ఎన్టీఆర్ 30వ వర్ధంతి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ప్రతి పేదవాడి ఇంట్లో వెలుగులునింపటానికి రాజకీయ రంగ ప్రవేశం చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌కి చెందుతుందని ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. మండలంలోని జనార్ధన వరంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, పార్టీ మహిళా అధ్యక్షురాలు చంద్రకళ, చనుబండ సూరంపాలెం గ్రామాల్లో సొసైటీ చైర్మన్ మారంపూడి శ్రీనివాసరావు, కోటపాడు గ్రామంలో సికెపాడు ఛానల్ సప్లై అధ్యక్షుడు మంచిన పూర్ణచంద్రరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాలలో గ్రామ పార్టీల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, పార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్





-మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు

**ఉండి, మేజర్‌న్యూస్:** టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఉండి మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉండి మండలం పాందువ గ్రామంలో జరిగిన వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయ కార్యనిర్వహణాధికారి మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు (పాందువ శ్రీను) ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి వన్నెతెచ్చారని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎనలేని సేవలు చేశారని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలు గుండెల్లో ఆయన ఎప్పుడు స్థిరస్థాయిగా ఉంటారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ అడుగుజాడల్లో ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం నిరంతరం కష్టపడి పని చేస్తున్నారని, అందుకు ప్రజలంతా ఆయనకు సహకరిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి సతీష్ రాజు టిడిపి నాయకులు సురవరపు వెంకటాచార్యులు, కాగిత వెంకట సత్యనారాయణ, నల్ల వల్లి, సూర్యనారాయణ రాజు తదితర టిడిపి నాయకులు గ్రామ గ్రామాన పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.

# పేదల పెన్నిధి ఎన్టీఆర్



-జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తమనంపూడి

**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** మార్టేరు గ్రామ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30 వర్ధంతి సందర్భంగా మార్టేరు గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు,కార్యకర్తల గ్రామ కమిటీ, అభిమానులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్‌కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి,అని, 30వ వర్ధంతి సందర్భంగా

ఘన నివాళులు అర్పించారు. సీనియర్ నాయకులు గణపతి నీడి రామ్మోహన్ (రాంబాబు)మాట్లాడుతూసినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన అన్న ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడని కొనియాడారు.కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు,తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని, ఆయన వేసిన బాట అనుసరణీయం అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులువెంకట రమణ, మీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాలా ప్రసాద్,కె.భాస్కరరావు, పి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాలు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:**మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం తెలుగు తమ్ముళ్లు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాలుఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి టిడిపి స్థూపం దగ్గర టౌన్ టిడిపి అధ్యక్షుడు పామర్తి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరి ప్రేమతో అన్నగారుగా ప్రసిద్ధిచెందిన స్వర్గీయనందమూరి తారకరామారావు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని,ఆయన సాధారణ ప్రతిభ, ఆత్మనిబ్బరం, ప్రజాసేవా తపనతోఎన్నో విజయాలు సాధించారని, రాజకీయాల్లో అజేయునిగా నిలిచిన 'అన్న' ఎన్టీఆర్ సేవలు అజరామరం, స్ఫూర్తిదాయకంని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూజివీడు నియోజకవర్గం టీడీపీ సమన్వయ కమిటీ సభ్యుడు మదుపల్లి గోపాల్ మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన ధీరోధాత్తుడు, తెలుగు ప్రజల ఆరాధ్యుడు, యుగపురుషులు, నిష్కలంక ప్రజాసేవకులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ అన్న ఎన్టీఆర్ అని,30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ చౌటపల్లి లక్ష్మి విక్టర్ బాబు, ఎస్ ఎస్ బాబు, అన్నే బుల్లియ్య, మాదల సత్య కుమార్, బోనం శీను, జి సత్యనారాయణ, దువ్వుల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెమీ ఫైనల్స్‌లో నువ్వా నేనా? ఆసక్తికరంగా కబడ్డీ పోటీలు





**నరసాపురం,మేజర్‌న్యూస్:** జాతీయస్థాయిలో ఈనెల 14 నుండి నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం చివరి దశకు చేరా యి. శ్రీ గోగులమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్‌ల ఆధ్వర్యంలో సుదీర్ఘకాలంగా ఈ పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. కాగా పోటీలు ఆదివారం రాత్రితో ముగియనున్నాయి. ఉదయం సెమీఫైనల్స్ నిర్వహించారు. ఈ పోటీలు ఆసక్తికరంగా, నువ్వా నేనా అన్నట్లుగా జరిగాయి. సెమీఫైనల్స్‌కు చేరుకున్న జట్లు ఫైనల్స్కు చేరుకునేందుకు తమ ప్రతిభను ఆదర్శించాయి. క్రీడాభిమానులు జరుగుతున్న పోటీలను తిలకిస్తూ ఫైనల్స్ లు ఎవరు చేరుతారు అని ఆసక్తిని ప్రదర్శించారు. మహిళా విభాగంలో తమిళనాడు హిమాచల్ ప్రదేశ్ జట్ల మధ్య హోరా హోరీగా సాగింది. పురుషుల విభాగంలో సిఆర్పిఎఫ్ ఢిల్లీ, ఎస్‌డి స్పోర్ట్స్ క్లబ్ నజఫర్గర్, ఎస్ఎస్‌బి రాజస్థాన్, సికింద్రాబాద్ రైల్వే, బాబా హరిద్వార్, రాజ్కోట్ తదితర జట్ల మధ్య సెమీఫైనల్ జరిగింది.

## బడుగులకు సంక్షేమ పథకాలు అందించిన ఎన్టీఆర్



**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం జంగారెడ్డిగూడెం పట్టణంలో, పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక అశ్వారావుపేట రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు నాయకులు ముందుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ నగర్, మొడియం లక్ష్మణరావు నగర్, లక్ష్మీనారాయణ థియేటర్ వద్ద గల, సంత మార్కెట్, మూడో వార్డు, బైపాస్ రోడ్డు ఒకటవ వార్డు లో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులు రావూరి కృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, చిట్టి బోయిన రామలింగేశ్వర రావు, పరిమి సత్తిపండు, గుమ్మడి ప్రసాద్, రాజాన పండు, షేక్ ముస్తఫా, ప్రధాన కార్యదర్శి కోనేటి చంటి, చిట్రోజు తాతాజీ, మద్దిపాటి నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీధర్, అబ్బిన దత్తాత్రేయ, అల్లూరి రామకృష్ణ, పాతూరి అంబేద్కర్, మహంకాళి రాంబాబు, దాకారపు కృష్ణ, గుళ్ళపూడి శ్రీదేవి, గెడా సుబ్రహ్మణ్యం, పట్టణంలోని 29 వార్డుల ప్రెసిడెంట్లు, శక్తకరీలు, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో 20 న పూజా కార్యక్రమాలు

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 20వ తేదీ జయవారం పలు పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ,ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని టీవీబీవివి రామతారకం ఆదివారం తెలిపారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆత్మార్పణం చెందిన పవిత్రమైన ఆ రోజున ఉదయం నుండి అభిషేకము, కుంకుమార్చన,హోమాం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదములు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని రామ తారకం కోరారు.

# క్షతగాత్రులకు సహాయం చేస్తే బహుమతులు







**– నూతన చట్టాలు అనుసరించాలి**

**: జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్**

**కైకలూరు, మేజర్ న్యూస్,** జిల్లాలో 37 వ రహదారి భద్రత మాసత్సవాలను ఆదివారం భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ కామినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్ రహదారి భద్రత నియమ నిబంధన లను గురించి ప్రత్యేకమైన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారి ప్రమాదాల వలన ఎక్కువగా యువత మరణాలకు గురవుతున్నట్టు, రహదారి ప్రమాదాలలో ఎక్కువగా 30 సంవత్సరాల లోపు యువత మరణాలకు గురవు తున్నట్లు, దేశ ఆర్థిక పరిస్థితికి వెన్నెముకైనా యువత మరణాలు కలగడం వలన ఆర్థిక పరిస్థితి విచ్చలమయ్యే పరిస్థితిలు నెలకొన్నాయి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి యొక్క ఆదేశాలపై గుడ్ సమారిటన్ కార్యక్రమం లో భాగంగా ప్రమాదం జరిగిన వెంటనే క్షతగత్రులకు ఎవరైనా సహాయం చేసిన యెడల వారి సహాయానికి 5వేల రూపాయలు బహుమతి అంద జేస్తారని రెండు సార్లు చేసినటువంటి వారికి 25 వేల రూపాయలు బహుమతి, ఒక సం.ము బెస్ట్ సర్వీస్ చేసిన వారికి1లక్ష రూపాయలు ప్రభుత్వం వారు అంద చేస్తారని పోలీసు దర్యాప్తులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. నూతన చట్టాలను అనుసరించి హిట్ అండ్ రన్ కేసుల మరణించిన వారి కుటుంబాలకి 2 లక్షల రూపాయలను నష్ట పరిహారం ప్రభుత్వము వారు అంద జేయడం జరుగుతుందని అన్నారు. కైకలూరు నియోజ కవర్గం పరిధిలో ఎక్కువగా ప్రజలు చేపల చెరువులను జీవనోపాధిగా చేసుకొని చేప లు రవాణా వాహనాలపై కూర్చుని ప్రయాణాలు చేస్తున్న నేపథ్యంలో కొంత వరకు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహన యజమానులు వాహనాలకు జీపీఎస్‌ను అమర్చి వాహనాలు ఏ ప్రదేశంలో ఎంత స్పీడు లో వెళ్తున్నాయో గమనిస్తూ తగిన జాగ్రత్తలను తీసుకోవాలని, ప్రతి వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికేట్ మరియు ఇన్సూరెన్సు కలిగి ఉండడం చాలా ఉపయోగాల ని ప్రతి ఒక్కరూ గమ నించాలని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ అనగా ఒక గంట లోపల వైద్య సహాయం అందించిన యెడల ఒక ప్రాణాన్ని కాపాడు గలుగుతామని అతనిపై ఆధారపడినటువంటి కుటుంబానికి సహాయం చేసిన వారు అవు తారని తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి అధికారులు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వలన ఏదైనా ప్రమాదం జరిగినా యెడల అది ప్రాణాపాయం నుంచి రక్షించుతుందని అధికారులు తెలియచేసినారు. యువత ద్విచక్ర వాహనాలు నడిపే సమయాలలో ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ హెల్మెట్ ధరించటం వలన సురక్షితముగా గమ్యస్థానాలకు చేరుతామని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. జిల్లా ఎస్పీ ఎమ్మెల్యే, అధికారులు హెల్మెట్లను ద్విచక్ర వాహనదారులకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేష్ యునైటెడ్ ఇన్సూరెన్స్ మేనేజర్ సుధీర్ , టౌన్ ఎస్సై వెంకట్ కుమార్, శ్రీనివాస్ , కలిదిండి ఎస్ఐ వెంకటేశ్వరరావు , రూరల్ ఎస్సై రాంబాబు, మండవల్లి ఎస్ఐ రామచంద్ర రావు , ముదినేపల్లి ఎస్సై వీరభద్ర రావు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**కలిదిండి /కైకలూరు, మేజర్‌న్యూస్:** కూడు గూడు నీడ నినాదంతో సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే స్ఫూర్తితో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజల మదిలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి ని పురస్కరించుకొని కూటమి నాయకులుతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలలో కొత్త నిర్వచనం ఏర్పరిచి బడుగు బలహీన వర్గాలకు చట్టసభలలో అవకాశాలు కల్పించి ఆయా కులాలు అభివృద్ధికి సామాజిక న్యాయం చేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలియజేశారు. అలాగే స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోడిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం గ్రామ పెద్దలు కోపనాతి పోతురాజు, వాటాల శ్రీను. తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, కోపనాతి పెద్దిరాజు, తిరుమల శెట్టి నాగరాజు తిరుమల శెట్టి రామారావు, అంద్రాజు బంగార్రాజు వైదాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వికెపి కళాశాల అసోసియేషన్ నూతన పాలకవర్గం



**పెనుగొండ, మేజర్‌న్యూస్:**ఎస్వికెపి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అసోసియేషన్ పాలకవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఆదివారం కళాశాల సెమినార్ హాల్లో సర్వసభ్య సమావేశం అనంతరం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.వి అప్పారావు వ్యవహరించారు. పాలకవర్గ పదవులకు ఒకసెట్టు నామినేషన్లు మాత్రమే పడడంతో పాలకవర్గం ఎన్నిక లాంచనంగా మారింది. పోటీ లేకపోవడంతో వారిని ఎన్నికల అధికారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.ఎన్నికల అనంతరం నూతన పాలకవర్గం పదవీ స్వీకరణ ప్రమాణం చేశారు.కళాశాల నూతన పాలకవర్గం అధ్యక్షునిగా తాడి నాగిరెడ్డి ,ఒకటవ ఉపాధ్యక్షులుగా నూలి లక్ష్మణస్వామి, రెండవ ఉపాధ్యక్షునిగా పితాని వెంకట సతీష్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, ఒకటవ జాయింట్ సెక్రటరీగా పెన్మత్స వెంకట సుబ్రహ్మణ్యం రాజు, రెండవ జాయింట్ సెక్రటరీగా నౌబత్తు స్వరాజ్యలక్ష్మి,కళాశాల కోశాధికారిగా వుద్దగిరి లవ కుమార్ మరియు కోఆప్షన్ సభ్యులుగా కట్టా వెంకటరత్నం, కుడిపూడి శ్రీనివాసరావు,తాడి సాయి నాగేశ్వర బాపిరెడ్డి, పెన్మత్స సుబ్బరాజు, బళ్ల వెంకట కృష్ణ రావు (రాంబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కళాశాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పాలకవర్గ అధ్యక్షుడు తాడి నాగ రెడ్డి , కరస్పాండెంట్ కె.రామచంద్రరాజు ప్రకటించారు. కొత్త పాలకవర్గాన్ని కోట్ల వెంకటేశ్వరావు గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కెవిఆర్ సూర్యనారాయణ, ఎస్ వి కె పి అండ్ ఎస్ కె వి ఆర్ గర్ల్స్ హై స్కూల్ అడ్మిస్ట్రేస్ ఇందుకూరి పద్మావతి, ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టి రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల టిడిపి అధ్యక్షులు కుక్కల మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకల్లో పలువురు నాయకులు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పలువురు నాయకులు పూలమాలలు వేశారు. శ్రీనివాసపురంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని కోరారు. లక్కవరంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దె వెంకట సుబ్బారావు బాబి నాయకత్వంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాధవరావు తదితరులు పాల్గొన్నారు. పుట్ల గట్ల గూడెంలో గ్రామ అధ్యక్షులు శీలం వెంకటరాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ జడ్పిటిసి శీలం రామచంద్ర రాజు, నాయకులు శీలం కృష్ణంరాజు, మండల కార్యదర్శి బూసా సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పంగిడిగూడెం, ఏ. పోలవరం, తాడువాయి, వేగవరం, తిరుమలపురం, కేతవరం, దేవులపల్లి తదితర గ్రామాల్లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు జరిగాయి.

# ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ





**కుక్కునూరు. మేజర్‌న్యూస్ :**మండలంలో గలకి వ్వాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పాల సాంబశివ రావు చిలకాల కృష్ణార్జున రావు ఆధ్వర్యంలోవిశ్వవిఖ్యాత నటసార్వభౌముడు శ్రీ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కివ్వా క మారేడుబాక ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆశ జ్యోతిగా నిలిచారని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కుకునూర్ మండల తెలుగు దేశం మండల కార్యదర్శి కరి వెంకటరామారావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు వనమా భాగ్యలక్ష్మి దాడి భూషణం ఐ టీడీపీ అధ్యక్షులు కుకునూరు మురళీ మోహన్, చీరవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కూండ సత్యనారాయణ, కివ్వకా గ్రామ కమిటీ అధ్యక్షులు పోకల హరిబాబు, చీరవల్లి ఉప సర్పంచ్ శనగా వెంకటేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పెంట్లమ్మ ఆలయానికి రూ.1లక్ష విరాళం

## అందించిన వైసీపీ నేత రఘురాం



**పెంటపాడు,మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం కస్పా పెంటపాడు గ్రామంలోని పెంట్లమ్మ తల్లి సేవా కార్యక్రమాల్లో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు పాల్గొన్నారు. రాబోయే పెంట్లమ్మ తల్లి జాతరకు లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూదం వద్దు- క్రీడలే ముద్దు





**– జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, ఎమ్మెల్యే డాక్టర్ కామినేని**

**కైకలూరు, మేజర్ న్యూస్,** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జూదం వద్దు- క్రీడలే ముద్దు అనే నినాదంతో యువతను సన్మార్గంలో నడిపించే లక్ష్యంతో కైకలూరు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ , డి.ఎస్.పి శ్రవణ్ కుమార్‌తో కలిసి కైకలూరు మండలం ఆటపాక గ్రామములో పోలీస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్లో గెలిచిన జట్టులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కామినేని, జిల్లా ఎస్పీ మాట్లాడుతు యువత పెడదోవ పట్టకుండా సంక్రాంతి పండుగకి జూదాలు, పందాలకు ఆకర్షితులు కాకుండా ఇలా సంప్రదాయ క్రీడాలను ప్రోత్సహించటం చాలా ఆనందదాయకం అని అన్నారు.

ఈ క్రీడల వల్ల మానసికంగా ప్రశాంతంగా ఉంటారని ఆరోగ్యంగా ఉంటారని శరీర ఆకారం ఫిట్ గా ఉండి అనారోగ్య బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా టౌన్ సీఐ రామకృష్ణ టౌన్ ఎస్సై వెంకట్ కుమార్ తెలిపిన వివరాల మేరకు 12 రోజులు నిర్వహించిన ఈ టోర్నమెంట్లో 79 జట్టులు పాల్గొన్నాయని మొదటి స్థానం కైకలూరు పోలీస్ టీం, రెండవ స్థానం శివ 11ఎస్, మూడవ స్థానంలో చిన్న చెరువు గట్టు టీం నిలిచారు. అండర్ 19 సిరీస్‌లో మొదటి స్థానం జాన్ పేట బి జె ఆర్ టీం, రెండవ స్థానంలో వింజరం బాయ్స్ టీం నిలిచాయి అని తెలిపారు.

ఈ టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారికీ హెల్మెట్ లు బహుమతిగా అందించారు. మూడు హ్యాట్రిక్ సిక్స్ లతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన కైకలూరు టౌన్ ఎస్సై వెంకట్ కుమార్ ని కప్, షీల్డ్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఏలూరు రేంజ్ బ్రేక్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు నియోజకవర్గ టిడిపి కన్వినర్ వీరమల్లు నరసింహారావు యునైటెడ్ స్టార్ ఇన్సూరెన్స్ వారు, ఎన్ డి ఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**పెనుగొండ , మేజర్ న్యూస్:**తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ పటంపై నిలిపిన మహనీభావుడు, ప్రజాహృదయ సమ్రాట్, సినీ రంగంలోనూ రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసిన దివ్య వ్యక్తిత్వం నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతిని పురస్కరించుకొని పెనుగొండ పట్టణంలో ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా పెనుగొండ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి మాట్లాడుతూ "ఎన్టీఆర్ గారు కేవలం ఒక నటుడు మాత్రమే కాదు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దేశానికి తెలియజేసిన మహానేత. సినిమాల ద్వారా పౌరాణిక పాత్రలకు ప్రాణం పోసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. రాజకీయాల్లోకి వచ్చి సామాన్యుడి స్వరంగా మారి, రాష్ట్రానికి స్వాభిమానాన్ని అందించిన దివ్య పురుషుడు. ఆయన ఆశయాలు, ఆయన చూపిన మార్గం ప్రతి తెలుగువాడికి స్ఫూర్తిదాయకం. ఎన్టీఆర్ సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యత," అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు.

# రైతు నేత అప్పలరాజును వెంటనే విడుదల చేయాలి

**–ప్రజా ఉద్యమాలు నిర్మించే నాయకులపై పిడి యాక్టు ఎత్తివేయాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రైతు సంఘం నేత, అనకాపల్లి జిల్లా సిపిఎం నాయకులు అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ వెంటనే ఎత్తివేయాలని, విశాఖ సెంట్రల్ జైలు నుండి విడుదల చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరఫున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పవర్ పేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమకారులపై, ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే వారిపై ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం పీడీ యాక్ట్ లు పెట్టడం అన్యాయమని, దారుణమని అన్నారు. తక్షణమే అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్ట్ ఎత్తివేయాలని, జైలు నుండి విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం అప్పలరాజు విషయంలోనే కాదని దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాయకులపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపా చట్టం పేరుతో, రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పిడి యాక్ట్, రౌడీ షీట్, 307 వంటి హత్యాయత్న అక్రమ కేసులు పెట్టి అణిచివేత ధోరణులు అవలంబిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అనకాపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ భూసేకరణ కారణంగా అక్కడి రైతాంగం, మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని, అందుకే పార్కు నిర్మించకూడదని ప్రజలు చేస్తున్న పోరాటానికి అండగా నిలబడినందుకు అప్పలరాజు పైన పిడి యాక్ట్ నమోదు చేసి విశాఖ సెంట్రల్ జైలుకు పంపారని తెలిపారు. ఇటీవల కాలంలో ఏలూరులోని ఇనుమూరు భూ పోరాటం సందర్భంగా కూడా ఇదే తరహాలో భూ పోరాటాలు నిర్వహిస్తున్న గిరిజనుల పైన, ఆ పోరాటాలకు అండగా నిలుస్తున్న సిపిఎం నాయకులు పైన నిర్బంధ చర్యలకు పూనుకుంటున్నారని అన్నారు. హైకోర్టు తీర్పును సైతం ధిక్కరించి సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, జూదం ఆడించిన వారిపై పెట్టాలని ఆయన సవాల్ విసిరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.ఆర్. హనుమాన్లు, జిల్లా నాయకులు పంపన రవి కుమార్, ఆర్ వి ఎస్ నారాయణ, పి.సూర్యారావు, ఎం.ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** యుగపురుషుడు తెలుగుజాతి ముద్దుబిడ్డ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులైన నందమూరి తారక రామారావుకు పి.అంకంపాలెంలో ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ కాన్సి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాలి శ్రీ శ్రీనివాస్ యాదవ్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మామూలు వెంకట్రావు, సెక్రటరీ అన్నవరపు దుర్గారావు, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు, బిసి సెల్ అధ్యక్షులు తోట బాలరాజు, సీనియర్ నాయకులు ఈడ వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ చౌదరి, చీమకుర్తి కృష్ణారావు ,పేరభత్తుల సుబ్బారావు, పెరుపోయిన రాంబాబు, ఈడ కనక దుర్గారావు, కోట శ్రీను యూత్ నాయకులు నాలి సాయి, తోట తేజ, రామకృష్ణ, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

**కలిదిండి /కైకలూరు, మేజర్‌న్యూస్:** కూడు గూడు నీడ నినాదంతో సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే స్ఫూర్తితో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ప్రజల మదిలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి ని పురస్కరించుకొని కూటమి నాయకులుతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయాలలో కొత్త నిర్వచనం ఏర్పరిచి బడుగు బలహీన వర్గాలకు చట్టసభలలో అవకాశాలు కల్పించి ఆయా కులాలు అభివృద్ధికి సామాజిక న్యాయం చేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలియజేశారు. అలాగే స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న ప్రకటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోడిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం గ్రామ పెద్దలు కోపనాతి పోతురాజు, వాటాల శ్రీను.తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, కోపనాతి పెద్దిరాజు, తిరుమల శెట్టి నాగరాజు తిరుమల శెట్టి రామారావు, అంద్రాజు బంగార్రాజు వైదాని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సభకు తరలి వెళ్ళిన సిపిఐ నేతలు, కార్యకర్తలు




**ఏలూరు, మేజర్ న్యూస్ :**సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ఖమ్మంలో జరుగుతున్న సిపిఐ బహిరంగ సభకు ఏలూరు నుంచి తరలివెళ్లిన ఏఐటీయూసీ ఏఐఎస్ఎఫ్,బికెఎంయు నాయకులు, కార్యకర్తలు.

ఖమ్మం వెళ్ళే వాహ నాలకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు.ఖమ్మం లో జరిగిన సిపిఐ ప్రదర్శన లో జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సి పి ఐ, ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యుగ పురుషుడు, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్





**-- టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి, మాజీ మంత్రి మాగంటి బాబు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సినీ వినీలాకాశంలో యుగపురుషునిగా, రాజకీయ రణక్షేత్రంలో అజేయునిగా చిరస్థాయిగా నిలిచిపోయేంతటి ముద్రవేసిన నందమూరి తారక రామారావు అసాధ్యాలనెన్నింటినో సుసాధ్యం చేసిచూపించారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి కొనియాడారు. స్థానిక అమీనాపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు వర్థంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ మంత్రి మాగంటి బాబు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత పార్టీ నాయకులతో కలిసి బడేటిచంటి దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కవోని దీక్షతో దివంగత ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించీ, తెలుగువారి ఖ్యాతిని దశదిశలా వ్యాపింపచేస్తే,చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ఆ వారసత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని స్పష్టంచేశారు. దానిలో భాగంగానే ఒకపక్క సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, మరోపక్క రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ఇంకోవైపు రాజధాని అమరావతి నిర్మాణాలను శరవేగంగా పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ బడుగు, బలహీనవర్గాలకు రాజకీయాలను చేరువచేసిన మహా వ్యక్తి అని, తమలాంటి వారెందరికో పరోక్షంగా రాజకీయ భిక్షను పెట్టారని ఆయన ప్రస్తుతించారు. మాజీ మంత్రి మాగంటి బాబు మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో మచ్చలేని నాయకుడు ఎన్టీఆర్ అనిశ్రీ కొనియాడారు. ఇదేసమయంలో రాష్ట్రాభివృద్ధి కోసం పరిశ్రమిస్తోన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకునికి జిల్లా పార్టీ పగ్గాలు అప్పగించడం ఆహ్వానించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, పార్టీ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గూడవల్లి వాసు, పార్టీ అధికార ప్రతినిధి పూజారి నిరంజన్, నాయకులు బెల్లపుకొండ కిషోర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నేతల ఘన నివాళులు





**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టి.నర్సాపురం మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్ర మాలు ఘనంగా జరిగాయి. టీ.నర్సాపురం ,రాజుపోతే పల్లి ,ఏపిగుంట గ్రామాలలో ఈకార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలతో కూటమి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఏపీ గుంటలో జరిగిన కార్యక్రమం లో టిడిపిరాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామూర్తిమాట్లాడుతూ ఎన్టీఆర్‌లాంటి మహోన్నత వ్యక్తి మళ్ళీ పుట్టడన్నారు. తెలుగు ప్రజలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చినటువంటి మహానుభావుడని, రెండు రూపాయల కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టినటువంటి మహోన్నత వ్యక్తి అని తెలిపారు. కె.జగ్గవరం సహకార సంఘం అధ్యక్షులు బొంతు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీరంగంలో, రాజకీయరంగంలో ఎప్పుడూ ఆయనే నెంబర్ వన్ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులుగా వారు చిరస్మరణీయులని తెలిపారు.

మండలంలో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులుకోరుకొండ వెంకట భద్రం, బొంతు సత్యనారాయణ, మాధవరావు, కోరుకొండ వీరాంజ నేయులు,జనసేన మండల అధ్యక్షులు అడపా నాగరాజు, గెద్దల శ్రీను, నవీన్, సాయిల ప్రసాద్, పూసం అంజిబాబు, రాము, గెద్దల బ్రహ్మాజీ, వీరంకి నాగరాజు, రేగళ్ల వెంకన్న బాబు, మీరా, చినబోయిన యేసు, గొడవర్తి విజయరావు, గెద్దల సూర్యచంద్రం, బొడ్డపాటి దాసు,ఉప్పు నూరి వెంకటేష్, భీమవరపు జగన్ మోహన్ రావు ,జయ్యవరపు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు జోను బోయిన సోంబాబు అద్దంకి లక్ష్మణరావు కొల్లి రమేష్ వేములయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్కవరం బ్రాందీ షాపు వద్ద ఉద్రిక్తత



**-చీప్ లిక్కర్ కలుపుతున్నారని,అధిక రేట్లకు విక్రయిస్తున్నారని ఆందోళన**

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామం బ్రాందీ షాపు వద్ద ఆదివారం ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎం.ఆర్.పి రేట్ల కంటే అధిక ధరలకు బ్రాందీ సీసాలు అమ్ముతున్నారని శనివారం రాత్రి కొందరు షాపు నిర్వాహకులను అడిగారు. దానికి వారు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఆదివారం ఉదయం కొందరు వచ్చి షాపు నిర్వాహకులను ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా 20 రూపాయలు అధికంగా అమ్ముతున్నారని ఆరోపిస్తూ ఆందోళన చేపట్టి షాపును మూసివేయాలని డిమాండ్ చేశారు. బ్రాండెడ్ మందులో చీప్ లిక్కర్ కలిపి,వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 230 రూపాయల క్వార్టర్ బాటిల్ పైన నకిలీ స్టిక్కర్ వేసి 250 కి అమ్ముతున్నారంటూ మందుబాబులు ఆందోళన చేశారు. దీనితో అక్కడ స్వల్ప ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ సమాచారంతో లక్కవరం పోలీసులు బ్రాందీ షాపు వద్దకు చేరుకొని విచారణ ప్రారంభించారు. జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ ఎస్ఐ సుబ్రమణ్యం, లక్కవరం పోలీసు ఎస్ఐ జబీర్ వారి సిబ్బందితో వెళ్లి వివరాలు సేకరించారు. ఎం.ఆర్.పి రేట్లు కన్నా అధికంగా అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం వారిని హెచ్చరించారు. రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం,జబీర్ చెప్పి వివాదాన్ని సర్దుబాటు చేశారు. ఇరువురు ఎస్ఐలు మేజర్ న్యూస్ కు జరిగిన సంఘటన తెలిపారు.

## సిద్ధాంతంలో పూర్వ విద్యార్థుల కలయిక



**పెనుగొండ,మేజర్‌న్యూస్:**సిద్ధాంతం హైస్కూల్లో 2006- 2007 విద్యా సంవత్సరాల్లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 19 సంవత్సరాల అనంతరం తాము చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో మళ్లీ కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన సుమారు 25 మంది ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్య క్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 'స్థానిక 'ఎన్నికల్లో గెలుపే లక్ష్యంతో పని చేయండి

**-ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**కొయ్యలగూడెం రూరల్, మేజర్‌న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన జెండా అన్ని స్థానాలలో విజయం సాధించే దిశగా కృషి చేయాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాల రాజు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో ప్రతీ కార్యకర్త గెలిపే లక్ష్యంతో పనిచేయాలని, పోలవరం నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలిపించి మరో మారు నియోజకవర్గం జనసేన అడ్డాగా,జనసేన జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు తెలియజేశారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద కొయ్యలగూడెం నాయకులకు దిశా నిర్దేశాన్ని చేస్తూ కార్యకర్తలు తమ వంతు సహాయ సహకారాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరింపూడి సొసైటీ అధ్యక్షులు దుగ్గిని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చెప్పుల మధుబాబు, మండల ప్రధాన కార్యదర్శి ఏపూరి సతీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మేడిన కన్నయ్య, మనిడి సాయిబాబా, నక్క బాబి, పార్థసారథి, జన సైనికులు పాల్గొన్నారు.

## మానవత్వంతో వైద్య సాయం అందిస్తున్న చంద్రబాబు

**- మంత్రి డా.నిమ్మల రామానాయుడు**

**-133 మందికి రూ. 60 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**



**పాలకొల్లు, మేజరన్యూస్:** నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన 133 మందికి వైద్య సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60 లక్షల రూపాయల విలువైన చెక్కులను కూటమి నాయకులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు అందజేశారు. పాలకొల్లులో ఆదివారం సాయంత్రం ఆయన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవత్వంతో పేద వర్గాల వైద్య ఖర్చులను భరించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించి పెద్ద ఎత్తున సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మేలు పొందిన ప్రతి ఒక్కరు మరో 10 మందికి మంచిని చెప్పాలని కోరారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూపాయి కూడా సాయం అందలేదన్నారు. ఒక్క పాలకొల్లు నియోజకవర్గంలోనే 18నెలల కూటమి ప్రభుత్వంలో రూ.10 కోట్లు వరకు సాయం అందించినట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని అటువంటి మంచి కూటమి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.